## ప్రభుత్వాసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ కొరత తీర్చండి



తాళాలు వేసి ఉంచిన ల్యాబ్ గది

శెట్టూరు, జనవరి 07, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ కొరత తీర్చండి మహాప్రభో అంటూ ఆయాగ్రామాల నుండివైద్య చికిత్సల నిమిత్తం వచ్చే ప్రజలు కోరారు. గత మూడునెలల నుండి ఇక్కడ ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో ప్రయివేటు టెక్నీషియన్ల వద్దకు వెళ్ళటానికి ఎవరు మక్కువ చూపుడం లేదని మండల ప్రజలు వాపోయారు. రక్తపరీక్షలు చేయాల్సి వచ్చినప్పుడు రోగులు నిరాశతో వెనుదిరు గుతున్నారని చలికాలంలోప్రకృతి వైపరీత్యం వల్ల సంభవించే వ్యాధులకు సరైన ఆరోగ్య సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు కలగటం తప్పులేదని ప్రజలు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్ నుభర్తీ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తారని మండల ప్రజలు కోరారు. ఈ విషయం పై స్థానిక వైద్య అధికారి డాక్టర్ నిఖితను వివరణ కోరగా.... ఉన్నతాధికారుల దృష్టికి సమాచారం తెలియజేశాము ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే యోచనలో ఉన్నది కావున ప్రభుత్వ నిర్ణయం మేరకు ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు భర్తీకి కృషిచేస్తామన్నారు.

## విషపు నీరు తాగి ll గొర్రెలు మృతి

కంబదూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త



మృతి చెందిన గొర్రెలను చూపుతున్న గొర్రెల కాపర్లు

కంబదూరు మండలం రాళ్లనంతపురం గ్రామంలో విషపు నీరు తాగి బుధవారం 11 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. వివరాల్లోకి వెళ్తే రామంజి, తిప్పన్న లకు చెందిన గొర్రెలు మేతకు వెళ్లిన సమయంలో ఓ వ్యవసాయ పొలం నందు పురుగుల మందు కలిపిన నీటిని తాగడంతో గొర్రెలు మృతి చెందాయని బాధిత గొర్రెల కాపర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఆర్థికంగా లక్షలాది రూపాయలు నష్టపోయామని వాపోయారు. పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తనిఖీ



ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

కంబదూరు,డిసెంబర్ 7, ప్రభాతవార్త

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా విచారణ చేపట్టి ఛార్జ్ షీట్ లు వేయాలని ఎక్సైజ్ సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో కర్ణాటక మద్యం రవాణా కాకుండ ఏపీ ఎక్సైజ్ శాఖ గట్టి నిఘా ఉంచిందన్నారు. గ్రామాల్లో నాటు సారాను అరికట్టేందుకు తమ సిబ్బంది ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సురక్ష యాప్ ద్వారా మద్యం అమ్మకాలు చేపట్టాలన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్, ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## చెరువును పరిశీలించిన హంద్రీనీవా అధికారులు



చెరువును పరిశీలిస్తున్న అధికారులు

గుడిబండ జనవరి 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చెరువును హంద్రీనీవా ఉన్నతాధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు,ఎస్ ఈ స్వరూప్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు సందర్శించారు. ఇటీవల హంద్రీనీవా కాలువ ద్వారా గుడిబండ చెరువుకు కృష్ణా జలాలు చేరడంతో హంద్రీనీవా ఉన్నతాధికారులు చెరువు స్థితిగతులను పరిశీలించారు.ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి చెరువు స్థితిగతులను అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్ ,ఎంపిటిసి వనజా శశిధర్,లాయర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి పరిస్థితి విషమం

బెలుగుప్ప, జనవరి 7 ప్రభాతవార్త

కురాకులతోట గ్రామానికి చెందిన హనుమంతరాయుడు కొత్తకోటలో జరిగిన ఊరి జాతర దేవరలో పాల్గొని తిరిగి తన స్వగ్రామానికి ద్విచక్రవ వాహనంలో వస్తుండగా మండల పరిధిలో గంగవరం గ్రామ సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో హనుమంతరాయుడు(42)కి తీవ్ర గాయాలయ్యాయి. దీనిని చుట్టుపక్కలప్రాంతాల ప్రజలు గమనించి వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో వెంటనే అతనిని కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం హనుమంతరాయుడు పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను సంప్రదిస్తే పరిస్థితి విషమంగానే ఉందని వారు తెలియజేశారు. ఇతనికి భార్య, ముగ్గురు కొడుకులు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న వారు బోరున విలపించారు. ఈ సంఘటనతో కురాకులతోట గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## తొండపాడులో 26 నుండి బ్రహ్మోత్సవాలు

గుత్తి, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని తొండపాడు గ్రామం లో వెలసిన శ్రీబొలి కొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్స వాలు ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ ఈఓ శోభ తెలిపారు. బుధవారం ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ ఉత్సవాలు 9 రోజుల పాటు జరుగుతాయని, ఫిబ్రవరి 1న రథోత్సవం ఉంటుందన్నారు. కాగా గురువారం టెంకాయల బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి రెడ్డి యాదవ్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ← దృశ్యం

## సఖి సురక్షను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

మండల నాయకుల పిలుపు.

కనేకల్లు జనవరి 07 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మహిళల ఆరోగ్య సంరక్షణ, పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న 'సఖి సురక్ష కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కణేకల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలుగుదేశం సీనియర్ నాయకులు లాలెప్ప,రైస్ మిల్ చంద్ర,చాంద్ బాషా, కవిటి మాబు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి మహిళకు 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య సేవలు ఈ పథకం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్న నేపథ్యంలో, ముందుగానే పరీక్షలు చేయించుకుని నిపుణుల సలహాతో చికిత్స తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు సత్యకుమార్, నారాయణ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న మహిళలు ఈ సదవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని కనేకల్ తెలుగుదేశం నాయకులైన అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు లాలెప్ప, సొసైటీ ఆదర్శ బ్యాంక్ అధ్యక్షుడు రైస్‌మిల్ చంద్ర, మార్కెట్ యార్డ్ ఉపాధ్యాయుడు చాంద్ భాషా తెలుగుదేశం సీనియర్ నాయకులు కవిట్ మాబు సాబ్ తెలిపారు.

## గార్మెంట్స్ మహిళలకు విపత్తులపై అవగాహన కార్యక్రమం




అవగాహన కల్పిస్తున్న (ఎన్ డి ఆర్ ఎఫ్) బృందం

పరిగి జనవరి 7(ప్రభాతవార్త)

జాతీయ విపత్తు ప్రతిస్పందనల దళం(ఎన్ డి ఆర్ ఎఫ్ ) విజయవాడ 10వ బెటాలియన్ బృందం కాలువపల్లి గార్మెంట్స్ , నందు విపత్తులు సంభవించినపుడు మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మహిళలకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో( ఎన్ డి ఆర్ ఎఫ్) ట్రూప్ ఇన్స్పెక్టర్ శ్రీ శాంతి లాల్ ,హెడ్ కానిస్టేబుల్స్ శ్రీ రామకృష్ణ, శ్రీ పటేల్ , శ్రీ గంగాధర్, అలాగే వారి బృంద సభ్యులు అరవింద్ రెడ్డి, ఖాదర్ మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తుల రకాలు , అవి సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చాలా చక్కగా అర్థమయ్యే లాగ మహిళలకు తెలియజేశారు.అలాగే భావానాలు కూలినప్పుడు అందులో చిక్కుకున్న మనుషులను ఎలా రక్షించాలి, డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళేలోపు చేయాలిసిన ప్రథమచికిత్స (సి పి ర్) ఎలా చెయ్యాలి ప్రదర్శన (మాక్ డ్రిల్) చేసి చూపించారు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ హసీనా సుల్తానా, హౌసింగ్ ఏఇ సునీత, ఎంపీడీఓ రెడ్డప్ప, ఎస్ ఐ రంగడు యాదవ్, తదితర అధికారులు,పాల్గొన్నారు. మహిళా కార్మికులు చాలా సంతోషంతో కృతజ్ఞత తెలిపి వారిని గౌరవంగా సాగనంపారు.

## ఉనికిని కాపాడుకోవడానికి విమర్శలు

జిల్లా ఎస్సీసెల్ అధికార ప్రతినిధి అంజిబాబు



కనేకల్ జనవరి 07 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గంలో మునుపెన్నడు లేని విధంగా వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కొత్త సంస్కృతిని తెర లేపారు నియోజకవర్గంలో కులాలు,మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. నియోజకవర్గంలో ఏదో జరిగిపోతుందని కల్లిబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నారు. కేవలం ద్వితీయశ్రేణి నాయకత్వం ఇస్తున్నటువంటి సమాచారంతో ఆయన మాట్లాడుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి. నియోజకవర్గంలో ఎప్పుడూ లేనివిధంగా కాలవ శ్రీనివాసులు అభివృద్ధి వైపు మాత్రమే అడుగులు వేస్తున్నారు ఎంతమంది ఎన్ని అబాండాలు,నిందలు వేసినా ప్రజల అన్ని గమనిస్తున్నారు. గత వైసీపీ పాలకులు చేయనటువంటి అభివృద్ధిని కళ్లకు కట్టినట్లు చేసి చూపిస్తున్నారు.కానీ వైసీపీ సమన్వయకర్త నాయకులు కళ్ళుండి చూడలేని కబోదులుగా వ్యవహరిస్తున్నారు. మీరు గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న వ్యక్తి కాబట్టి మేము కాస్తో కూస్తో గౌరవంగా బదిలిస్తున్నాం అలా కాకుండా ముందు ముందు ఇదే పంథా కొనసాగిస్తా అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తీవ్రంగా,కఠినంగా వ్యవహరించాల్సి వస్తుంది అన్నారు.

## పల్లె పండుగలో సీసీ రోడ్డు నిర్మాణం కు శ్రీకారం



సిసి రోడ్డు నిర్మాణం కు భూమి పూజ చేస్తున్న దృశ్యం

డి.హిరెహాళ్ జనవరి 7 ప్రభాతవార్త

పల్లె పండుగ 2.0 లో సీసీ రోడ్డు, పశువుల తొట్టి నిర్మాణంకు ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాస్ నాయక్ భూమి పూజ చేసి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం డి.హిరెహాళ్ మండలం మల్లికేతి గ్రామంలో పల్లె పండగ 2.0 కార్యక్రమంలో భాగంగా రూ. 2 లక్షల తో పశువుల తొట్టి, రూ. 4 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో చెప్పారు. ఈ అభివృద్ధి పనులను తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, సర్పంచ్ సలహాదారులు మల్లికార్జున లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సోమనగౌడు, క్షేత్ర సహాయకుడు తిప్పేస్వామి, తెదేపా నాయకుడు మరిస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సామూహిక మరుగుదొడ్ల పనులను పరిశీలించిన ఎంపిడిఓ



పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ గంగాధర్

అగళి, జనవరి 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన బాలుర వసతి గృహం వద్ద విద్యార్థుల కోసం సామూహిక మరుగుదొడ్ల పనులను ఎంపిడిఓ గంగాధర్ పరిశీలించారు. నాణ్యంగా నిర్మించాలని విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం ఇక్కడ మరుగుదొడ్లను మంజూరు చేసిందని తెలిపారు.

## మున్సిపల్ రిజర్వ్ స్థలంలో నిర్మాణాలను అడ్డుకున్న అధికారులు



నిర్మాణాలను అడ్డుకుంటున్న అధికారులు

గుంతకల్లు, జనవరి 7 ప్రభాతవార్త

స్థానిక సోనియాగాంధీ కాలనీలోని మున్సిపల్ రిజర్వ్ స్థలంలో నిర్మిస్తున్న దేవాలయ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు. ఎల్ పీ నెంబర్ 1/2000, 2/2000లో దాదాపు ఒక ఎకరం మూడు సెంట్లు రిజర్వ్ స్థలం ఉంది. ఇక్కడ కొందరు వ్యక్తులు దేవాలయాన్ని నిర్మిస్తున్నారని, పలుమార్లు హెచ్చరించినా పట్టించుకోలేదని అధికారులు తెలిపారు. దీంతో బుధవారం సిబ్బందితో వెళ్లి నిర్మాణాలను అడ్డుకున్నట్లు అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు ప్రభాతవార్తకు తెలిపారు. దీంతో ఆగ్రహించిన అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లి సంబంధిత అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్చరించినట్లు సమాచారం. అయితే ఆ అధికారి మాత్రం రిజర్వ్ స్థలాల్లో నిర్మాణాలను సహించేది లేదని తెగేసి చెప్పినట్లు తెలిసింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించిన దృశ్యం

గుత్తి, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని రజాపురం సమీపంలోని 63వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన ముని, దాసరి సూరిలు మొలకలపెంట గ్రామంలో దేవరకు హాజరై ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా రజాపురం వద్ద లారీని వెనుక నుండి ఢీ కొన్నారు. ఈ సంఘటనలో ముని (40) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. తీవ్రంగా గాయపడిన సూరిని స్థానికంగా చికిత్స అనంతరం జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ సంఘటనపై ఎస్ఐ సురేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుత్తిలో స్థల వివాదంపై దాడులు

- జీపు ధ్వంసం




గుత్తి, జనవరి 7 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఓ షోరూం పక్కన ఉన్న స్థల వివాదంపై బుధవారం దాడులు చోటుచేసుకున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికంగా వస్త్ర దుకాణం నిర్వహించే స్వరూప్ అనే వ్యక్తికి అక్కడ 13 సెంట్ల స్థలం ఉంది. అయితే ఆ స్థలం ఎదురుగా ఉన్న స్థలం నాది అంటూ మరొక వ్యక్తి నిర్మాణాలు చేపట్టాడు. దీంతో గుర్తుతెలియని అగంతకులు సదరు వివాదాస్పద స్థలంలో చేపట్టిన నిర్మాణాలను ధ్వంసం చేశారు. అక్కడ వున్న పలువురిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం వివాదాస్పద స్థలానికి సంబంధించిన వ్యక్తికి చెందిన జీపును ధ్వంసం చేశారు. కాగా ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు.

## ఘనంగా బోనగిరి వరప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు


అనంతపురం రూరల్, జనవరి 07 ప్రభాతవార్త



పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం

రాప్తాడు నియోజకవర్గ మాజీ యూత్ ప్రెసిడెంట్ వరప్రసాద్ రెడ్డి నూరేళ్ల ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని బోనగిరి కుటుంబసభ్యులు,మిత్రులు, వైకాపా నాయకులు పేర్కొన్నారు. బోనగిరి వరప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఆయన నివాసంలో బోనగిరి కుటుంబ సభ్యులు, మిత్రులు, రాప్తాడు నియోజకవర్గ వైకాపా నాయకులు కలిసి ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయనకు. శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ మాజీ యూత్ ప్రెసిడెంట్ బోనగిరి వరప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వరప్రసాద్ రెడ్డి నూరేళ్ల ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలసి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 500 మందికి అన్నదానం చేశారు.

## ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్‌కు స్వాగతం పలికిన పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా.



ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా.

అనంతపురం రూరల్, జనవరి 07 ప్రభాతవార్త

అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని శ్రీనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ప్రారంభ కార్యక్రమానికి విచ్చేయడంతో ఆయనకు కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి స్వాగతం పలికారు.

## మారెమ్మ, దేవమ్మ జాతరకు హాజరైన ఎంపీ

-అంబికా లక్ష్మినారాయణకు ఘన స్వాగతం పలికిన సర్పంచ్, మాజీ ఎంపీపీ



ఎంపీ అంబికా లక్ష్మినారాయణను సన్మానించిన దృశ్యం

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం వి.కొత్తకోట గ్రామంలో బుధవారం జరిగిన మారెమ్మ, దేవమ్మ జాతరకు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణ హాజరయ్యారు. ఎంపీ గ్రామానికి చేరుకోగానే ప్రజలతో కలిసి గ్రామ సర్పంచ్ రాజు, మాజీ ఎంపీపీ ప్రతాప్‌నాయుడు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఎంపీ మారెమ్మ, దేవమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన ఎంపీ ప్రజల సమస్యలను, అవసరాలను తెలుసుకున్నారు. ప్రజలు, నాయకులు ఆయన్ను షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సంవృద్ధిగా వర్షాలు కురవాలని మారెమ్మ, దేవమ్మ అమ్మవార్లను ప్రార్థించానన్నారు. తనను ప్రజలు ఎంతో ఆప్యాయంగా జాతరకు ఆహ్వానించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కృష్ణయ్య, పోస్టల్‌శాఖ ప్రతినిధులు వన్నూరుస్వామి, హనుమంతరాయుడు, నాగరాజు, దిలీప్‌కుమార్, వెంకటేశులు, రామాంజినేయులు, సందీప్‌కుమార్, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న ఆటో-ముగ్గురికి తీవ్ర గాయాలు

-రాకెట్లలో జాతరకు హాజరై వెళుతుండగా ప్రమాదం



చెట్టును ఢీకొన్న ఆటో, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హరి, మారుతి

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంవద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో చెట్టుకు ఢీకొనగా అందులో ప్రయాణిస్తున్న హరి, మారుతి, నాగలక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. రాకెట్ల గ్రామంలో జరిగిన దేవమ్మ తల్లి జాతరకు హాజరైన బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన వీరు ఆటోలో తిరుగు పయణమయ్యారు. ట్రాఫిక్ రద్దీలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించే క్రమంలో వీరు ప్రయాణిస్తున్న ఆటో రోడ్డు పక్కన చెట్టుకు బలంగా ఢీకొంది. దీంతో వారికి తీవ్ర గాయాలుకాగా పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక వైద్యం అనంతరం తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు ఆరా తీశారు.

## జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తాపడిన లారీ

చిలమత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలంలోని 44వ జాతీయ రహదారి కోడూరు కూడలి వద్ద శీతల పానీయాలను తరలిస్తున్న లారీ బుధవారంతెల్లవారుజామున అదుపు తప్పి బోల్తా పడింది. అయితే ఆ సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. బెంగళూరు నుండి హైదరాబాద్‌కు శీతలపానీయాలను తరలిస్తున్న లారీ కోడూరు కూడలి వద్దకు రాగానే బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.



లారీ బోల్తాపడిన దృశ్యం

## క్రీడలు యువతలో విజయకాంక్షను పెంచుతాయి

వజ్రకరూరు జనవరి 7 ప్రభాతవార్త



క్రీడా ప్రాంగణం అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ జయేంద్ర రెడ్డి

క్రీడలు యువతలో విజయకాంక్షను పెంచుతాయని సర్పంచ్ జయేంద్ర రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామస్తుల సహకారంతో ఈనెల 14 నుండిజిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడలు కేవలం వినోదాన్నే కాకుండా పలు అంశాలను నేర్పుతాయన్నారు. ఉదాహరణకు విజయం సాధించడానికి అవసరమయ్యే వ్యూహాలు రూపొందించడం, వాటిని సమిష్టిగా అమలు చేయడం, సమస్య ఎదురైతే వాటిని పరిష్కరించడం, తీసుకున్న నిర్ణయాన్ని సరైన సమయంలో అందరూ సమర్థించేలా అమలు చేయడం వంటి అంశాలను నేర్చుకోవచ్చు అన్నారు. క్రీడలు కేవలం మానసిక ఉల్లాసాన్ని కాకుండా, నాయకత్వ లక్షణాలను కూడా నేర్పుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువకుల మధ్య సమైక్యత, సఖ్యత నెలకొల్పేందుకు క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు అన్నారు. క్రీడా ప్రాంగణం అభివృద్ధి పనులలో శీన, విజయ్, శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎంఈఓ 2 తిమ్మప్ప

వజ్రకరూర్ జనవరి 7 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం లో మెను అమలులో నిర్లక్ష్యం వహిస్తే ఏజెన్సీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పై చర్యలు తప్పవని ఎంఈఓ 2 తిమ్మప్ప హెచ్చరించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని బీసీ కాలనీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. పిల్లలు అర్థాకలితో అలమటించకూడదన్నారు. నాణ్యతగా, శుచిగా భోజనాన్ని అందించాలన్నారు . అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పిల్లలకు అర్థమయ్యేలా బోధించాలని వారికి సూచించారు. నాణ్యమైన విద్యను అందించాలన్నారు. గ్యారెంటీ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయుడు నారాయణకు సూచించారు.

07ATP07_07ATP07.qxd 08-01-2026 AM 12:15 Page 1



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కొత్తచెరువు జనవరి 7 ప్రభాతవార్త.**

కొత్తచెరువు గ్రామానికి చెందిన రైతు మిద్దెల పెద్దన్న, ఎస్సీ కాలనీకి చెందిన హరిజన సుబ్బన్న మృతి చెందారు ఈ విషయాన్ని కార్యకర్తల ద్వారా మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలుసుకొని వారి బుధవారం తెదేప నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులు ఇళ్లకు కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైరం కల్పించి. కొంతమేర ఆర్థిక సహాయం అందజేశారు వడ్డెర కాలనీకి చెందిన రైతు మిద్దెల పెద్దన్న మంగళవారం సాయంత్రం అప్పుల బాధ తాళలేక మృతి చెందారు అలాగే ఎస్సీ కాలనీకి చెందిన హరిజన సుబ్బన్న కొన్ని రోజులు పాటు మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుది శ్వాస విడిచారు మృతుడు సుబ్బన్న భార్య గతంలోనే మృతి చెందడం జరిగింది ఆయనకి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు మొదటి కుమార్తె రేణుక డిగ్రీ చదువు చున్నారు రెండవ కుమార్తె యశోద ఇంటర్మీడియట్ చదువుతున్నారు ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి సుబ్బన్న మరణించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది ఆ ఇద్దరు అమ్మాయిలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు ఈ మేరకు మాజీమంత్రి పల్లె రఘునాథ్ వెళ్లి హరిజన సుబ్బన్న మృతదేహానికి పూలమాలలు నివాళులర్పించారు అనంతరం ఆ ఇద్దరు కుమార్తెలకు మనోధైర్యం కల్పించి కొంతమేర ఆర్థిక సహాయం చేసి పార్టీ తరఫున అన్ని విధాల మీ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు, సింగిల్ విండో ప్రెసిడెంట్ హరి ప్రసాద్, రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్ కాంట్రాక్ట్ లక్ష్మీనారాయణ, టైలర్ కొండప్ప, ఓబులేసు సాయి తదితరులు పాల్గొన్నారు

## వార్త నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎస్ఐ గౌతమి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ, ఏఎస్ఐ

**రొళ్ల జనవరి7 ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం జాతీయ వార్త దినపత్రిక 2026 నూతన క్యాలెండర్లను ఎస్ఐ గౌతమి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..వార్త దిన పత్రిక నిష్పక్షపాతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిం దన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ ఏఎస్ఐ హీదాయాతుల్లా, వార్త రిపోర్టర్ సన్నతిమ్మప్ప పాల్గొన్నారు.

## దూదేకుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**ధర్మవరంటౌన్, జనవరి 7 ప్రభాతవార్త**

నూర్ బాషా దూదేకుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లిషరీప్ అన్నారు. స్థానిక గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేశ్ యువగళం పాదయాత్రలో దూదేకుల సామాజిక వర్గానికి ప్రతి ఏటా రూ.100 కోట్లతో ఆర్థిక అభివృద్ధి ఇస్తానని ఇచ్చిన హామీని నేరవేర్చడం జరుగుతోందన్నారు.కూటమి ప్రభుత్వం అందులో భాగంగా నిధుల విడుదలకు మార్గం సుగమం చేసే దిశగా ఈనెల 5న ఏపీ నూర్ బాషా దూదేకులవెల్ఫేర్అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్లను స్వతంత్ర ఆర్థిక సంస్థగా పేర్కొంటూ నూర్ బాషా దూదేకుల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు అవకాశం కల్పిస్తూ జీఓ విడుదల చేసిన సందర్భంగా సీఎంచంద్రబాబు, నారాలోకేశ్, కార్పొరేషన్ చైర్మన్ నాగూల్ మీరా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ఎంతగానోరుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో దూదేకులసంఘం నాయకులు గొట్లూరు రహీం, రావులచెరువు కుళ్లాయప్ప, తిమ్మాపురం మాబుసాబ్, చిలకల ఫకృద్దీన్, గొట్లూరు మాబు పాల్గొన్నారు

## రైతు సేవ కేంద్రంలో యూరియా పంపిణీ



యూరియా బస్తాలు పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్

**తాడిమర్రి జనవరి 7( ప్రభాతవార్త)**

మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో బుధవారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి శేఖర్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ప్రస్తుతం రబి సాగులో ఉన్న పంటలకు ఎరువుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నుంచి తాడిమర్రి ఆర్ఎస్కే కు 200 యూరియా బస్తాలు కేటాయించినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. బుధవారం ఉదయం నుంచే రైతులు తరలిరావడంతో పారదర్శక పద్ధతిలో రైతులకు బస్తాలను పంపిణీ చేశారు.వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ప్రస్తుతం వచ్చిన బస్తాలను అర్హులైన రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.పంటల అవసరానికి అనుగుణంగా రైతులు యూరియాను శాస్త్రీయ పద్ధతిలో వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆర్ ఎస్ కే అధికారులు, కూటమి నాయకులు సుధాకర్ నాయుడు, సదాశివ, రైతులు పాల్గొన్నారు.

## అడవికి నిప్పు పర్యావరణానికి ముప్పు



పోస్టర్ లను విడుదల చేస్తున్న మండల ఫారెస్ట్ ఆఫీసర్ శిరీష.

**కనగానపల్లి జనవరి 7 ప్రభాతవార్త**

అడవికి నిప్పు పర్యావరణానికి ముప్పు అని మండల ఫారెస్ట్ అధికారి శిరీష అన్నారు. మండలంలోని తగరకుంట, గుంతపల్లి, కొండపల్లి, పాతపాళ్యం, వేపకుంట గ్రామాల్లోని ప్రజలకు బుధవారం మండల ఫారెస్ట్ అధికారి శిరీష అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవులకి నిప్పు పెట్టడం వల్ల చెట్లు కాలిపోయి పర్యావరణం దెబ్బతింటుందని అలాగే వన్యప్రాణులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. అలాగే అడవి జంతువులు రాత్రిపూట పొలాల్లోకి వచ్చి పంటలు నష్టపరుస్తున్నాయనే ఉద్దేశంతో పొలాలకు కరెంటు తీగలు తగిలిస్తే అలాంటి వారిపై సెక్షన్ 1972 జీవహింస చట్ట ప్రకారం కిందనేరంగా పరిగణించి జైలు శిక్ష విధిస్తామని కూడా వారికి తెలిపారు. అనంతరం గ్రామస్తులచే పోస్టర్లను విడుదల చేయించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ అమలు కమిటీలో పాల్గొన్న జిల్లా వైద్య అధికారులు





క్రమశిక్షణ అమలు కమిటీలో మాట్లాడుతున్న కలెక్టర్

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)జనవరి 7 ప్రభాతవార్త**

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల పథకం అమలులో నాణ్యత, పారదర్శకతతో పాటు రోగుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ వైద్య సేవ అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లా స్థాయి క్రమశిక్షణ కమిటీ మరియు జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రులలో రోగుల నుంచి అందిన ఫిర్యాదులు, పరిశీలనకు గుర్తించిన కేసులపై సమగ్రంగా విచారణ చేపట్టారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం, చికిత్స నాణ్యత, విధి నిర్వహణకు సంబంధించిన అంశాలపై కమిటీ సభ్యులు చర్చించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వైద్య మిత్రలు మరియు ముగ్గురు బృంద నాయకులు కూడా హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఫైరోజా బేగం, జిల్లా సమన్వయ ఆసుపత్రుల సేవల అధికారి డాక్టర్ మధుసూదన్, భారతీయ వైద్య సంఘం సభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా సమన్వయ అధికారి, డాక్టర్ ఎం.శ్రీదేవి, గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు హాజరయ్యారు.

## ధర్మవరం కళాశాల మైదానంలో సంక్రాంతి సంబరాలు...!

- ఏర్పాటును పరిశీలించిన బిజెపి నాయకులు...!
- తెలుగు ప్రజల సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసేందుకు ఈ సంక్రాంతి సంబరాలు...!



సంక్రాంతి సంబరాలు ఏర్పాట్లు పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

**ధర్మవరం జనవరి 7 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు ఈ నెల 14,15 తారీకులలో ధర్మవరం కళాశాల మైదానం ఆవరణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్టు మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం సంక్రాంతి సంబరాలు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు హరీష్ బాబు తో పాటు బిజెపి నాయకుల బృందం కళాశాల మైదానం చేరుకుని సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజల సంస్క ృతి సాంప్రదాయాల జీవన విధానం ఉట్టిపడేలాగా ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని 14 వ తారీకు ఉదయం 5 గంటల నుండి భోగిమంటలతో ప్రారంభమయ్యే సంక్రాంతి సంబరాలు రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది లాగే మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు ఈ ఏడాది కూడా ఈ సంబరాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని బిజెపి నాయకులు మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### సాదాసీదాగా సాగిన

## మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ట్రాన్స్ కో ఏ.ఈ కొండారెడ్డి, హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు.

**కనగానపల్లి జనవరి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న పనులపై సభలో సభ్యులకు వివరించారు. మండల విద్యుత్ శాఖ ఏఈ కొండారెడ్డి మాట్లాడుతూ మెయిన్ సప్లై ధర్మవరం లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే మండలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని అలా కాకుండా రామగిరి గాలి మరల కరెంటును కూడా అంతరాయం కలగకుండా వాడుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు విద్యుత్ మీటర్ల ను ఉచితంగా ప్రభుత్వ అందజేస్తున్నట్లు ఈ అవకాశాన్ని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అగ్రికల్చర్ ఏవో మాధురి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో మాదిరిగా రబీ సీజన్లో లో కూడా రైతులు పంటలను ఈ క్రాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నాఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కందులను కొనుగోలు చేస్తుందని ఖరీఫ్లో ఈ క్రాప్ చేయించుకున్న రైతులు మార్క్ ఫెడ్ నుండి కందులను కొనుగోలు చేస్తారని ఈ క్రాప్ చేయని కంది పంటను నాఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తారని ఈ అవకాశాన్ని కందులను పండించిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. మిగతా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ మండల అధికారి టి. రంగమన్నార్, ఎంపీడీవో కార్యాలయ ఏవో కే. టి. శ్రీధర్ శర్మ, మండల వైస్ ఎంపీపీ భోగే నరసింహారెడ్డి, ఎంపీపీ భాగ్యమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాబా ఫక్రుద్దీన్, ఎంఈఓ లు అరుణమ్మ, శ్రీదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అంజలి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రశాంతి ఉపాధి ఈసీ నాగార్జున ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు పాల్గొన్నారు.


## 9న చింతఫలసాయం వేలం

**అగళి, జనవరి 7 ప్రభాతవార్త**

ఆగళి మండలంలోని ఇనగలూరు గ్రామపంచాయతీలో గల చింత చెట్ల చింత ఫలసాయంను 09-01-2025వ తేదీన ఉదయం 11:00కు సర్పంచ్ మంజమ్మ వారి అధ్యక్షతన, డిప్యూటీ ఎంపీడీవో పద్మ సమక్షంలో బహిరంగ వేలం పాట వేయబడును. కావున ఆసక్తి కలిగి వేలంపాటలో పాల్గొనదలచినవారు డిపాజిట్ ధరావత్తు రూ.5000 చెల్లించి బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని వారు తెలిపారు. వేలం పాటలో పాల్గొని తలచి వారు అదే విధంగా ఆధార్ కార్డు జిరాక్స్, వేలంపాట హెచ్చు పాట దారుడుకి ఖరారైన వెంటనే మొత్తం నగదును అదే రోజు చెల్లించ వలసి ఉంటుందని తెలియజేశారు.

## బంగ్లాదేశ్‌లో హిందూవుల హత్యలను అల్లా కూడా క్షమించడు..!

- పాలస్తీనాలో హత్యలను ఖండించే భారత రాజకీయ నాయకులు వాటిని ఖండించరా? : ఉరవకొండ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి



గవిమఠం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి

**ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త**

బంగ్లాదేశ్‌లో ముస్లింలు హిందూవులపై జరుపుతున్న మారణహోమాన్ని అల్లా కూడా క్షమించడని ఉరవకొండ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి అన్నారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవలి కాలంలో హిందువులపై ముస్లింలు భౌతిక దాడులుచేయడం, పత్రికా విలేఖరిని చంపడం దారుణమని ఇది కిరాతక, అమానుష, రాక్షస చర్యని అన్నారు. పాలస్తీనాలో హత్యలు జరిగితే భారతదేశంలో అరిచే రాజకీయ నాయకులు బంగాదేశ్‌లో జరుగుతున్న హిందూవుల హత్యను ఎందుకు ఖండించడంలేదని ప్రశ్నించారు. విశ్వహిందూ సంస్థ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలన్నారు. ప్రపంచ శాంతిని కోరుకొంటున్నామనే ఐక్యరాజ్య సమితి సైతం ఈ మారణహోమాన్ని పట్టించుకోకుండా కోమాలో ఉండిపోయిందని వాపోయారు. భారతదేశంలో ఉన్నటువంటి ముస్లిం లీగ్ సంస్థలు ఈ విషయమై నోరు విప్పాలని హిందూవులంతా సంఘటితమై బంగ్లాదేశ్‌లో జరుగుతున్న రాక్షస కృత్యాలను ముక్తకంఠంతో ఖండిస్తూ సమాజానికి తెలియజేయాలన్నారు.

**హిందూ దేవాలయాలను భక్తులకు, మఠాలను స్వాములకు అప్పగించాలి:**

ప్రభుత్వం హిందూ దేవాలయాలు, మఠాలను దేవాదాయ ధర్మాదాయశాఖ నుండి తొలగించి భక్తులకు, స్వాములకు అప్పగించాలని గవిమఠం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి కోరారు. ప్రభుత్వం ఈ విషయమై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. దేశంలోని ముస్లింల మసీదులు, క్రైస్తవుల చర్చిలపై ప్రభుత్వాల ఏవిధమైన అజమాయిషీ ఉండదో అదేవిధంగా హిందూవుల దేవాలయాలు, మఠాలను కూడా వాటి లాగే నిష్టావంతులైన భక్తులకు అప్పగిస్తే ఇప్పుడున్న దానికంటే మరో 10 రెట్లు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయని అభిప్రాయ పడ్డారు.

**గవిమఠం సహాయ కమీషనర్/మేనేజర్‌ను బదిలీ చేయండి:**

గవిమఠ సంస్థానం సహాయ కమీషనర్/మేనేజర్ కె.రాణిను ప్రభుత్వం వెంటనే బదిలీ చేయాలని ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్రస్వామి కోరారు. సహాయ కమీషనర్ మంగళవారం కర్నాటక రాష్ట్రం తుంకూరుకు వెళ్లి 98 సంవత్సరాల వయసుగల గవిమఠ సంస్థానం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామికు నోటీసులు ఇవ్వడం మొదలు ఇబ్బందులు కలిగించారన్నారు. తుంకూరు శాఖా మఠంకు ఉరవకొండ గవిమఠం నుండి పరిపాలన, అభివృద్ధి, ఆర్థికపరమైన అంశాల్లో ఎలాంటి సహకారం, సంబంధం లేదన్నారు. మూల మఠం నుండి తుంకూరు మఠానికి 1960 నుండి ఇప్పటి వరకు ఏ విధమైన ఆర్థిక, ధార్మిక పరమైన సహకారం లేకపోయినా పీఠాధిపతి అక్కడి భక్తుల సహకారంతో మఠాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఆదోనిలో ఉన్నటువంటి చౌకీమఠం వెనుక 10 కోట్ల రూపాయలు విలువగల ఆస్తులను భాస్కర్‌రెడ్డి అనే వ్యక్తి తన పేరుతో చేసుకున్నా దానిపైన సహాయ కమీషనర్ స ్పందించి పేరు మార్చడానికి, మఠానికి స్వాధీన పర్చుకోవడానికి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. దేవాదాయ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నటువంటి కె.రాణిను మఠానికి తాత్కాలిక సహాయ కమీషనరు/మేనేజర్‌గా నియమించారని ఇప్పుడైనా సహాయ కమీషనర్ హోదాలో ఉన్నవారినే మఠానికి సహాయ కమీషనర్‌గా నియమించాలని కోరారు. మరో నెలన్నర రోజుల్లో చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఉన్నాయని మఠాన్ని అభివృద్ధి పరిచే అధికారిని సహాయ కమీషనర్‌గా నియమించాలని ఈ విషయమై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చొరవ తీసుకోవాలని ఉత్తరాధికారి కోరారు.

## రహదారి నియమ నిబంధనలు డ్రైవర్లు పాటించాలి



మాట్లాడుతున్న కంటివైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు

**ధర్మవరంటౌన్, జనవరి 7 ప్రభాతవార్త**

రహదారి నియమనిబంధనలు ప్రతిడ్రైవర్ తప్పక పాటించాలని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి, కంటివైద్యనిపుణులు డాక్టర్ నరసింహులు సూచించారు. స్థానికమార్కెట్ యార్డ్ లో గల ఆర్టీఓ కార్యాలయంలో జాతీయ భద్రత రహదారి ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వాహనం నడిపేటప్పుడు ఏకాగ్రత ఉండాలని, తమ కుటుంబాలను గుర్తుపెట్టుకుని ఖివిధులను నిర్వర్తించినప్పుడే ప్రమాదాలు జరగవన్నారు. మానవ తప్పిదాల ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలకు విది నిర్ణయంకాదన్నారు. అదేవిధంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పిటిసి ఉమేష్



వార్త పత్రిక నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పిటిసి

**అగళి, జనవరి7 ప్రభాతవార్త**

నూతన సంవత్సర వార్త వార్షిక క్యాలెండర్‌ను జెడ్పిటిసి ఉమేష్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త దినపత్రిక ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందని అందులో పని చేసే విలేకరులు జర్నలిస్టులు కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని వారు తెలిపారు ఫోర్త్ ఎస్టేట్ పత్రికా రంగం లేకపోతే ఈ ప్రజాస్వామ్య దేశంలో మనవడు మనుగడ కష్టమని తెలిపారు. ఈ వార్త క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయరామ్, జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ మూర్తి, మాజీ ఎంపీపీ నరసింహప్ప, తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూతరాజు, రంగా, మంజునాథ్, రంగనాథ్, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమరాపురం చెరువును పరిశీలించిన హంద్రీనీవా ఉన్నతాధికారులు



చెరువును పరిశీలిస్తున్న హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారుల దృశ్యం

**అమరాపురం జనవరి 7 ప్రభాతవార్త**

అమరాపురం చెరువునకు హంద్రీనీవా కాలువ ద్వారా సాగు నీరు అందించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా జలహారతి చేపట్టాలని సంకల్పంతో ఉన్న మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలా సంకల్పం నెరవేర్చడానికి హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఉన్నతాధికారులు బుధవారం అమరాపురం చెరువును పరిశీలించారు. ఇందులో హంద్రీనీవా సుజల స్రవంతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, హంద్రీనీవా ఎస్ ఈ స్వరూప్ లుఅమరాపురం చెరువు వద్ద ముఖ్యమంత్రి జలహారతి చేపట్టబోయే ప్రాంతాన్ని మరియు చెరువు తూము, చెరువు పరిసర ప్రాంతాలను అదేవిధంగా చెరువులో నీటి సామర్థ్యంపరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుల సమక్షంలో చెరువు ప్రాంతాన్ని ఉన్నతాధికారులు పరిశీలించారు. సత్వరమే అమరాపురం చెరువునకు కృష్ణా జలాలను నింపి ఈ ప్రాంత రైతుల చిరకాల వాంఛను నెరవేర్చాలని స్థానిక టిడిపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు, రిటైర్డ్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారి మల్లికార్జున, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు,మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, తమ్మడేపల్లి పంచాయతీ టీడీపీ కన్వీనర్ నాగరాజు, వలస రామ్మూర్తి, సప్లయర్ రఘు, ఏఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఉద్యోగుల నిరాహార దీక్ష

**గుడిబండ జనవరి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు ఉద్యోగులు నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారు తమకు ఆరోగ్య భీమా కల్పించాలని,జీఓ నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని, పదవీవిరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, రైతులకు సంఘాల ద్వారా మాత్రమే రుణాలను మంజూరు చేయాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ బుధవారం రిలే నిరాహారదీక్షాన్ని చేపట్టారు. రఈ కార్యక్రమంలో మేనేజర్ గోపాల్ రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ కృష్ణా నాయక్, సిఈఓలు బోజన్న,గురుమూర్తి,రాజన్న క్యాషియర్ షాజియా, హనుమంతు రాయప్ప, సురేష్, సహకార సంఘం ఉద్యోగులు సంఘ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

### గరీబ్ క దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## పెళ్లి సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, జనవరి 7 ప్రభాతవార్త**

అనంతపురం పట్టణానికి చెందినన్ ఇద్దరు ఆడపిల్లలు పెళ్ళికి సరుకులు ఇవ్వడం జరిగింది గరీబ్ క ట్రస్ట్ ప్రెసిడెంట్ హాజీ జిలాన్ భాష మాట్లాడుతూ ఈరోజు పెళ్లిళ్ల కు సరుకులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అలాగే చంద్రయాన్ ట్రస్ట్ చంద్రా అన్నగారు ఇకనుండి ప్రతి పెళ్లికి తన తరఫునుంచి 300 మందికి సరిపడా ప్లేట్లు గ్లాసులు స్వీట్ కపులు అందజేస్తానని తెలియజేశారు అలాగే ఈరోజు ఇవ్వడం జరిగింది దాతలు ఇంకా అనేకమంది ముందుకు రావాలని మనసారా కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ట్రస్ట్ ప్రెసిడెంట్ జిలాన్ భాష మెంబర్స్ బిర్యానీ సాదిక్ పటాన్ జిలాన్ చంద్రయన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు చంద్ర గారు తదితరులు పాల్గొన్నారు

## యూరియా వినియోగంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏఓ నాగరాజు

**అగళి, జనవరి 7 ప్రభాతవార్త**

అల్లికెర, పి.బ్యాడిగెర గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు యూరియా వినియోగంపై ఏఓ నాగరాజు అవగాహన కల్పించారు. రైతులు రబి సీజన్‌లో వేరుశనగ, రాగి, మొక్కజొన్న, ఇతర పంటలు వేసుకున్నారని అల్లికెరలో రాగిపంటను రైతులతో కలిసి పరిశీలించారు. రాగి పంటను సాగు చేసే మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించడంతోపాటు నానోయూరియా, నానో డిఎపి, ఇతర సూక్ష్మ పోషకాల గురించి తెలియజేస్తూ అధికంగా వాడటం ద్వారా తెగుళ్లు, పురుగులు, అదికంగా వచ్చే అవకాశం ఉందని, యూరియాను కూడా ఒకేసారి కాకుండా విడతల వారీగా పంట దశలను బట్టి వాడు కోవాలన్నారు. అదే విధంగా మిగతా ఎరువులు, పురుగు మందులు కూడా అవసరం మేరకు వాడాలని ప్రకృతి సేద్య విధానాల గురించి కూడా రైతులకు తెలిపారు. పెట్టుబడి ఖర్చు తగ్గించి అధిక ఆదాయం పొందవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



అన్నం వడ్డిస్తున్న ఎంపీడీఓ. తహసీల్దార్, సచివాలయాల ప్రత్యేక అధికారి

**బత్తలపల్లి, జనవరి 7 ప్రభాతవార్త**

అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ నరసింహానాయుడు, సచివాలయాల ప్రత్యేక అధికారి రామ్మోహన్నాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డీటి ఆసుపత్రి వద్ద రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నామాల శంకర్, నామాల రమణమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారన్నారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు అన్నారు. ఇలా ఇతరుల కడుపు నింపడంవల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్మతారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. నామాల శంకర్ మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి సోమవారం ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఎక్కడి నుంచో సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి అటెండర్లకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకులేటి నరసింహులు, ముత్యాలమ్మ. అన్నం లక్ష్మీనారాయణ, శంకరయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## చింత ఫలసాయం వేలం

**అగళి, జనవరి 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇరిగేపల్లి, నందరాజనపల్లి, చింత చెట్ల ఫలసాయాన్ని బుధవారం 11 గంటలకు ఇరిగేపల్లి రచ్చబండ వద్ద వేలం వేయనున్నట్లు పంచాయితీ కార్యదర్శి మహేష్ తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు 5వేలు డిపాజిట్ చెల్లించి, వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. ఈ అవకాశాన్ని వేలం పాట దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

